www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి



3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 237 | శనివారం | 25- 01 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## హైదరాబాద్ కు చేరుకున్న సీఎం రేవంత్



తొలిఅడుగు, హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనను ముగించుకుని శుక్రవారం హైదరాబాద్ కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో సీఎం బృందానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.తెలంగాణకు రూ. 1,78,950 కోట్ల రికార్డుస్థాయి పెట్టుబడులు తీసుకురావడంపై నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## సీఎండీలు మొదలు ఎస్సీల వరకు

# క్షేత్రస్థాయికి వెళ్ళండి

తొలిఅడుగు, హైదరాబాద్ : రానున్న వేసవిలో నిరాటంకంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరాకు గాను సీఎండీలు మొదలుకొని ఎస్సీ స్థాయి అధికారులు వెంటనే రాష్ట్రవ్యాప్తంగా క్షేత్ర పర్యటనలు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం ప్రజాభవన్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి ప్రణాళికను సమర్ధవంతంగా అమలు చేయడంలో భాగంగా రాష్ట్రంలోని ట్రాన్స్కో, ఎన్పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ అధికారులు, సిబ్బంది కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో, వేసవి విద్యుత్ ప్రణాళిక అమలుపై 2



## కశ్మీర్‌లోని రాజౌరీలో అంతుచిక్కని వ్యాధి



తొలిఅడుగు, శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో అంతుచిక్కని వ్యాధి ప్రబలుతున్నది. దీంతో గత కొన్ని రోజుల నుంచి ఆ రహస్య వ్యాధి వల్ల సుమారు 17 మంది మరణిం 2

## పోలీసులకు వాంగ్మూలంలో సైఫ్ అలీఖాన్..!



తొలిఅడుగు, ముంబై : మహారాష్ట్ర రాజధాని ముంబై లోని బాంద్రా ఏరియాలోగల తన నివాసంలో ఓ దొంగ చేతిలో కత్తిపోట్లకు గురైన నటుడు సైఫ్ అలీఖాన్ వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారు. 2

# 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

- జనాభాకు అనుగుణంగా తెలంగాణకు ప్రాధాన్యత ఇవ్వండి
- కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు.రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి వినతి



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా గడచిన పది సంవత్సరాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారు కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ మనోహర్ లాల్ ఖట్టర్ ఒకరోజు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో మంత్రి పొంగు లేటి ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఇద్దరు మంత్రులు కలిసి కరీంనగర్ వెళ్లారు. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వచ్చిన తర్వాత జరిగిన సమావేశంలో కూడా మంత్రి పొంగు లేటి హౌసింగ్ కు సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. ''గత ప్రభుత్వం గృహనిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. హౌసింగ్ విభాగాన్ని నిర్వీర్యం చేసింది. ఉద్యోగులను ఇతర శాఖలలో సర్ధుబాటు చేసింది. ఈ పరిస్థితులలో ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించి, అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సర్వే ప్రకారం రాష్ట్రంలో అర్హత పొందిన ఇల్లు లేని వ్యక్తులు సుమారు 44 లక్షల వరకు ఉన్నారు. లబ్దిదారుల అర్హత, జియో ట్యాగింగ్, వారి ప్రస్తుత నివాసం వంటి విషయాలను డాక్యుమెంటేషన్ కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించాం. దీనితో ఇంటింటి సర్వే నిర్వహించాం. 2

## మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తాం



2

తొలిఅడుగు, అమరావతి : ఈ నెలాఖరుకు రాజధాని టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రి నారాయణ

## ప్రజా ప్రభుత్వాలను, పత్రికా స్వేచ్ఛను కూల్చివేసిన చరిత్ర కాంగ్రెసది



తొలిఅడుగు, హైదరాబాద్ : ప్రజా ప్రభుత్వాలను కూల్చివేసి, పత్రికా స్వేచ్ఛను హరించి వేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి అన్నారు. రాజ్యాంగం గురించి అవగాహన లేని, రాజ్యాంగం చదవని వ్యక్తి రాహుల్ గాంధీ అని, ఆయనకు రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని కేంద్ర మంత్రి విమర్శించారు. శుక్రవారం భారత రత్న కర్పూరీ ఠాకూర్ జయంతి 2


## అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

### ట్రంప్ ఆదేశాలతో 500 మందికిపైగా అరెస్ట్

తొలిఅడుగు, డెస్క్ : అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు పెంచారు. ముఖ్యంగా అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. అమెరికా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమ వలసదారులను అరెస్ట్ చేయిస్తున్నారు. తాజాగా దేశంలోకి అక్రమంగా ప్రవేశించడంతోపాటు దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడిన సుమారు 500 మందికిపైగా వలసదారులను అక్కడి అధికారులు అరెస్ట్ 2



## విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం



తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం చోటు చేసుకు ంది. వైఎస్ జగన్ ముఖ్య అనుచరుడు, వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విజయ సాయి రెడ్డి.. ఇదే తన చివరి ట్వీట్ అని పేర్కొన్నారు. విజయసాయి రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం.. ఏపీ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. వైసీపీలో 2

## ఫిబ్రవరి 4న దర్శనాలు రద్దు

తొలిఅడుగు, తిరుమల : ఫిబ్రవరి 4వ తేదీన తిరుమలలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శుక్రవారం అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య



2

## పాల ధరలను తగ్గించిన అమూల్

తొలిఅడుగు, న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తి సంస్థ 'అమూల్' కీలక నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా పాల ధరలను తగ్గించింది. ఈ విషయాన్ని గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ 2



# కశ్మీర్‌లోని రాజౌరీలో అంతుచిక్కని వ్యాధి

చారు. బదాల్ గ్రామంలో జరుగుతున్న పరిణామాలపై కేంద్రం స్టడీ చేస్తున్నది. అయితే ఆ అజ్ఞాత శత్రువు ఆనవాళ్లను గుర్తించే పనిలో ప్రభుత్వం ఉంది. డిసెంబర్ ఏడవ తేదీ నుంచి బదాల్ గ్రామంలో మూడు కుటుంబాలకు చెందిన 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో అయిదు మంది పరిస్థితి విషమంగా ఉన్నది. బాధితులు న్యూరో సంబంధిత లక్షణాలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఆ పేషెంట్లలో కేంద్ర నాడీ వ్యవస్థతో పాటు మెదడు కూడా డ్యామేజ్ అవుతున్నట్లు పసికట్టారు. మృతులతో కాంటాక్టులోకి వచ్చిన సుమారు 300 మందిని క్వారెంటైన్ చేశారు. రాజౌరీలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో వాళ్లను క్వారెంటైన్ చేశారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. కనిపించని శత్రువుతో యుద్ధం జరుగుతున్నట్లు స్థానిక డాక్టర్లు తెలిపారు. సంక్షోభాన్ని ఎదుర్కొనే రీతిలో చర్యలు తీసుకుంటున్నట్లు రాజౌరీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అమర్‌జీత్ సింగ్ భాటియా తెలిపారు. ప్రభావిత ప్రాంతాన్ని మాస్క్ లేకుండా విజిట్ చేశానని, తనకు ఎటువంటి అనారోగ్యం కలగలేదని డాక్టర్ భాటియా స్పష్టం చేశారు. వైరల్, బ్యాక్టీరియా, ప్రోటోజోవా, జూనాటిక్ సంక్రమణలు జరగడంలేదన్నారు. స్థానికులు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. మృతుల శరీరాల్లో కాడ్మియం ఆనవాళ్లు ఉన్నట్లు ప్రాథమిక అంచనా ద్వారా తెలుస్తోందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. లక్నోలోని టాక్సికాలజీ ఇన్స్‌టిట్యూట్ నిర్వహించిన పరీక్షల్లో.. మృతుల శరీరాల్లో కాడ్మియం ఉన్నట్లు గుర్తించామన్నారు. అయితే వారి శరీరాల్లోకి కాడ్మియం మూలకం ఎలా ఎంటరైందన్న కోణంలో విచారణ సాగుతోందన్నారు. కాడ్మియం చాలా విషపూరితమైన ఖనిజం. ఒకవేళ దాన్ని కడుపులోకి తీసుకున్నా.. లేక పీల్చినా.. దాని వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయి. కలుషిత గాలి, ఆహారం, నీటి వల్ల కాడ్మియం శరీరంలోకి వచ్చే ఛాన్సు ఉన్నది.

# ఫిబ్రవరి 4న దర్శనాలు రద్దు

చౌదరితో కలిసి వివిధ విభాగాల అధికారులతో ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. రథసప్తమి రోజున ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏడు వాహనాలపై శ్రీ మలయప్ప స్వామి వారు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. భక్తులు గ్యాలరీలోకి ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్యాలరీలలో ఉండే భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం అధికారులతో కలిసి నాలుగు మాడ వీధుల్లో ఏర్పాట్ల పరిశీలించారు. రథసప్తమి సందర్భంగా పలు సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేసినట్లు ఈవో పేర్కొన్నారు. అష్టదళ పాద పద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను రద్దు చేసినట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ ఉండవని, ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేశామని వివరించారు. బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఫిబ్రవరి 3న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేశారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు ఉన్న భక్తులు వేచి ఉండకుండా నిర్ణీత సమయంలో మాత్రమే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద రిపోర్ట్ చేయాలని కోరారు. ఈ సమీక్షలో తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్ తదితరులు పాల్గొన్నారు.

# పాల ధరలను తగ్గించిన అమూల్

మొదటిపేజీ తరువాయి

మేనేజింగ్ డైరెక్టర్ జయేన్ మెహతా శుక్రవారం ప్రకటించారు. అమూల్ గోల్డ్, అమూల్ తాజా, అమూల్ టీ స్పెషల్ పాలపై రూ.1 చెప్పున తగ్గించినట్లు వెల్లడించారు. ఈ తగ్గింపు లీటర్ ప్యాక్‌కు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. తాజా నిర్ణయంతో లీటర్ అమూల్ గోల్డ్ పాల ధర రూ.66 నుంచి రూ.65కి తగ్గింది. అమూల్ టీ స్పెషల్ మిల్క్ లీటర్ ప్యాకెట్ ధర రూ.62 నుంచి రూ.61కి, అమూల్ తాజా పాల ధర లీటరుకు రూ.54 నుంచి రూ.53కి తగ్గింది. ఇన్ని రోజులూ అధిక పాల ధరలతో ఇబ్బంది పడుతున్న వినియోగదారులకు.. తాజా నిర్ణయంతో కాస్త ఊరట లభించినట్లైంది. కొత్త ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని సంస్థ ప్రకటించింది. కాగా, అమూల్ చివరిసారిగా గతేడాది జూన్‌లో పాల ధరలను లీటరుకు రూ.2 పెంచిన విషయం తెలిసిందే.

# మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తాం

తెలిపారు. ఫిబ్రవరి రెండో వారంలో రాజధాని పనులు ప్రారంభిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలో మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా నారాయణ మీడియాతో మాట్లాడారు. న్యాయపర ఇబ్బందులతో పనులు ప్రారంభం ఆలస్యమైందని, ఇప్పటివరకు 40 పనులకు టెండర్లు పిలిచామని వెల్లడించారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని నారాయణ హామీ ఇచ్చారు.

# పోలీసులకు వాంగ్మూలంలో సైఫ్ అలీఖాన్..!

మొదటిపేజీ తరువాయి

గురువారం రాత్రి పోలీసులు ఆయన వాంగ్మూలం తీసుకున్నారు. తనపై ఏవిధంగా దాడి జరిగిందో వరుస క్రమంలో సైఫ్ అలీఖాన్ పోలీసులకు వివరించాడు. నిందితుడిని గట్టిగా పట్టుకున్నానని, దాంతో అతడు పదేపదే వీపుపై కత్తితో దాడి చేశాడని, అందుకే అతడిని విడిచిపెట్టానని సైఫ్ అలీఖాన్ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో చెప్పినట్లు తెలుస్తోంది. 'నేను కరీనా మా గదిలో ఉన్నాం. ఒక్కసారిగా మా చిన్న కుమారుడు జెహ్ ఏడుపు వినిపించింది. దాంతో బయటకు వచ్చి చూస్తే అక్కడ ఓ దుండగుడు స్టాఫ్ నర్సుపై దాడి చేస్తున్నాడు. నేను అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించా. వెంటనే అతడు నా వీపు, మెడ, చేతులపై కత్తితో దాడి చేశాడు. తెల్లవారుజామున 2.30 నుంచి 2.40 గంటల మధ్య ఈ ఘటన జరిగింది' అని పోలీసులకు సైఫ్‌చెప్పారు. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి సైఫ్ భార్య, నటి కరీనాకపూర్ వాంగ్మూలాన్ని కూడా పోలీసులు నమోదు చేశారు. మరోవైపు కత్తిదాడి నేపథ్యంలో బాంద్రాలోని ఆయన నివాసం వద్ద పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. ఇద్దరు కానిస్టేబుళ్లు రెండు షిఫ్టుల్లో భద్రతా విధులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. కాగా జనవరి 16న సైఫ్‌పై ఓ దుండగుడు కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సైఫ్ వెన్నెముక నుంచి కత్తిని తొలగించారు. చికిత్స అనంతరం ఆయన మంగళవారం డిశ్చార్జి అయ్యారు. ఈ కేసులో ముమ్మరంగా దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్‌ను అరెస్టు చేశారు. ప్రాథమిక విచారణలో నిందితుడికి సంబంధించిన కొన్ని కీలక విషయాలను వెల్లడించారు. మహ్మద్ షరీఫుల్ ఏడు నెలల క్రితమే మేఘాలయలోని డాకీ నది దాటి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించినట్లు గుర్తించారు. అతడు భారత్‌లో విజయ్‌దాసుగా పేరు మార్చుకున్నట్లు తెలిపారు.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం


మొదటిపేజీ తరువాయి

పంపించేశారు. వలసదారుల అరెస్ట్‌పై శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ స్పందించారు. అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలతో అధికారులు ఇప్పటి వరకూ 538 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అరెస్టైన వారంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిన నేరాలు వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారేనని తెలిపారు. అంతేకాకుండా సైనిక విమానాల్ని ఉపయోగించి వందలాదిమందిని బహిష్కరించినట్లు తెలిపారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ విజయవంతంగా కొనసాగుతోందని వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అధ్యక్షుడు ట్రంప్ నెరవేరుస్తున్నట్లు కరోలిన్ వివరించారు. కాగా, అక్రమ వలసలదారుల బహిష్కరణకు సంబంధించి తీసుకొచ్చిన కీలక బిల్లుకు యూఎస్ కాంగ్రెస్ ఇటీవలే ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దొంగతనాలు, తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకునేలా ఈ బిల్లును రూపొందించారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కాంగ్రెస్ ఆమోదించిన అత్యంత ముఖ్యమైన ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బిల్లు ఇదే అని అక్కడి అధికారులు పేర్కొంటున్నారు. దేశంలో వేల సంఖ్యలో ఉగ్రవాదులు ఉన్నారని, వేల వేల సంఖ్యలో హంతకులు కూడా ఉన్నారని, వారందర్నీ అణిచివేయనున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలో ప్రస్తుతం 11 వేల మంది హంతకులు జీవిస్తున్నట్లు చెప్పారు. దాంట్లో 48 శాతం మంది.. ఒకరి కన్నా ఎక్కువ మందిని హతమార్చినట్లు ఆయన పేర్కొన్నారు. విదేశాల్లో జైళ్లలో ఉన్న వారు అమెరికాకు వచ్చేస్తున్నట్లు తెలిపారు. వెనిజులాలో క్రైం రేటు 78 శాతం తగ్గినట్లు ట్రంప్ చెప్పారు. విదేశాల్లోని వీధి గ్యాంగ్‌లు ఇప్పుడు అమెరికాకు వచ్చేశాయని, ఆ ముఠాల ఆగడాలను కొలరాడో, లాస్ ఏంజిల్స్‌లో చూస్తున్నట్లు ట్రంప్ తెలిపారు.

# విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం

టాప్ లీడర్‌గా ఉన్న విజయసాయి.. సడెన్‌గా రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

– విజయసాయి రెడ్డి ట్వీట్..



రాజకీయాల నుంచి తప్పుకుంటున్నాను. రాజ్యసభ సభ్యత్వానికి జనవరి 25వ తేదీన రాజీనామా చేస్తున్నాను. ఏ రాజకీయపార్టీలోనూ చేరడంలేదు. వేరే పదవులో, ప్రయోజనాలో లేక డబ్బులో ఆశించి రాజీనామా చేరడం లేదు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చెయ్యలేదు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్‌కు, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్ళిన భారతమ్మకు సదా కృతజ్ఞుడిని. వైఎస్ జగన్‌కు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నాను. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశాను. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశాను. దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగు రాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని మోడీకి, హోం మంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు. టీడీపీతో రాజకీయంగా విభేదించాను. చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్ కళ్యాణ్‌తో చిరకాల స్నేహం ఉంది. నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన నా రాష్ట్ర ప్రజలకి, మిత్రులకి, సహచరులకి, పార్టీ కార్యకర్తలకి ప్రతి ఒక్కరికీ పేరు పేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను.'

# 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

360 డిగ్రీ టూల్‌తో డెస్క్ వెరిఫికేషన్ జరిగింది. తుది జాబితాల రూపకల్పన కోసం గ్రామ సభలు నిర్వహించాం. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో వేగవంతమైన పట్టణీకరణ జరుగుతుంది. 26 జిల్లాలలోని 6867 గ్రామాలను ఇటీవల యూడిఎ కిందికి తీసుకు రావడం జరిగింది. వీటిని కేంద్ర ప్రభుత్వ పోర్టల్ లో చేర్చాలి, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేజ్ -1 ప్రకారం దేశ వ్యాప్తంగా రెండు కోట్ల ఇండ్లు మంజూరుకాగా తెలంగాణకు 1.58 లక్షల ఇండ్లు మాత్రమే మంజూరయ్యాయి. ఇది మొత్తం మంజూరులో 0.79 శాతం. భారత దేశ పట్టణ జనాభాలో తెలంగాణ 8 శాతం కలిగి ఉంది. ఈ నేపధ్యంలో తెలంగాణ రాష్ట్రం మరో 24 లక్షల ఇండ్లను పొందడానికి అర్హత కలిగి ఉంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ పధకం (2.0) కింద కనీసం 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలి" అని మంత్రి పొంగులేటి కోరారు.

# స్వేచ్ఛను కూల్చివేసిన చరిత్ర కాంగ్రెసది

సందర్భంగాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మాతృభాష పరిరక్షణలో భాగంగా హిందీ భాష ప్రోత్సాహానికి ఠాకూర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. గతంలో రాజకీయ పార్టీల కనుసైగలతో పద్మ అవార్డులు వచ్చేవని, నేడు నిస్వార్థంగా దేశం కోసం పని చేసిన మహానుభావులకే అవార్డులు ఇచ్చి గౌరవించుకుంటున్నామని పేర్కొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# సీఎండీలు మొదలు ఎస్సీల వరకు క్షేత్రస్థాయికి వెళ్ళండి

సమీక్ష, అవగాహన సమావేశాలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశాల్లో అధికారులు, సిబ్బందితోపాటు రైతులు, వినియోగదారులు, మీడియా ప్రతిధులను భాగస్వాములను చేయాలని కోరారు. గత వేసవిలో ఎదురైన ఇబ్బందులు వాటిని దృష్టిలో పెట్టుకొని సమర్థవంతంగా విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఈ సమావేశంలో వివరించాలని ఆదేశించారు. అదే సందర్భంలో రైతులు, వినియోగదారుల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని ఆదేశించారు. జనవరి 27 నుంచి ఫిబ్రవరి 4 వరకు వేసవి ప్రణాళికపై క్షేత్రస్థాయిలో విస్తృత సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. జనవరి 27న నోడల్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలకు సంబంధించి షెడ్యూల్ ను వెల్లడించి విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. జనవరి 29న నోడల్ అధికారులు ట్రాన్స్కో ఉన్నతాధికారులతో కలిసి జిల్లా, సబ్ డివిజన్ స్థాయిలో వేసవి కార్యాచరణ పై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఫిబ్రవరి 4న ఎస్సీలు డివిజన్ స్థాయిలో పూర్తి సిబ్బందితో కలిసి సమర్ యాక్షన్ ప్లాన్ పై సమీక్ష సమావేశం నిర్వహించాలి,

# ఆట పాటలతో విద్యాబోధన



తొలి అడుగు, చిన్నకోడూరు, జనవరి 24 : మండల పరిధిలోని గంగాపూర్ లోని 1వ, 2వ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల తల్లిదండ్రులు, కమ్యూనీటి మెంబర్స్తో శుక్రవారం ఈసీసీఈ డే నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ పిల్లలు, తల్లిదండ్రులతో ఆటలు ఆడించడం, పాటలు పాడించడం, కృత్యాలు చేయించడం, కథలు చెప్పడం చేయించారు. పిల్లలు ఏడిస్తే ఏమి చేయడం, నిద్ర పోవడానికి ఏమి చేయడం వంటివి వివరించారు. ఆట పాటల ద్వారా బోధన పద్ధతులు, అభినయ గేయాలు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందే ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శారద, తిరుమల, పిల్లల తల్లిదండ్రులు, కమ్యూనిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు- చేయాలి

**- సిపిఎం రిలే నిరాహార దీక్షలు**






తొలిఅడుగు, జనగామ, జనవరి 24 : జనగామ పట్టణంలోని హైదరాబాద్ జాతీయ రహదారి బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు ప్రారంభించి సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రభుత్వాన్ని అండర్పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేయడం జరిగింది. అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ ప్రజలకు గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉందన్నారు. ఈ విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. రేపు ఈక్కడ ఎండర్ పాస్ గురించి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల యొక్క విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల యొక్క బాధలను ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలన్నారు. ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి తప్పా ప్రజలకు నష్టం చేసే విధంగా అభివృద్ధి కాదు అని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాల కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, భూక్య చందు నాయక్, సుంచు విజయేందర్, ఎండి అజారుద్దీన్, పట్టణం సభ్యులు కళ్యాణం లింగం బొట్ల శ్రావణ్ మంగ బీరయ్య వసంత నీలిమ మమత అనిత ఉపేంద్ర పద్మ రజిత తదితరులు పాల్గొన్నారు.

౧- దీక్షలో కూర్చున్న వారు-పట్టణ కమిటీ సభ్యులు బూడిది ప్రశాంత్ శాఖ కార్యదర్శిలు ధరావత్ మహేందర్ బూడిద అంజమ్మ లింగాల సుగుణ బిట్ల లక్ష్మి అన్నపూర్ణ విజయ రమేష్ శోభ శిరీష ఏసు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న దర్శనానికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి





తొలిఅడుగు, కౌడిపల్లి, జనవరి 24 : చేర్యాల జనవరి 23 కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వస్తుండగా మండలంలోని అయినా పూర్ గ్రామ శివారులో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో సతీష్ అనే ఓ యువకుడు మృతి చెందగా మరొక యువకుడు గాయాలపాలై అ పసర్మక స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు వివరాలు ఇలా ఉన్నాయి గురువారం కౌడిపల్లి మండలం తునికి గ్రామానికి చెందిన ఇరగల్లా సతీష్(36) జీవన ఉపాధి కోసం హైదరాబాదులో గత కొద్ది సంవత్సరాల నుంచి స్విగ్గి ఫుడ్ డెలివరీ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్ గా పని చేస్తున్నాడు గురువారం ఉదయం తన మిత్రులతో కలిసి మొత్తం 8 మంది 4 బైకులపై కొమురవెల్లి మల్లన్న దర్శనం కోసం బయలుదేరారు మరికొద్ది నిమిషాలలో కొమురవెల్లికి చేరుకోనున్న క్రమంలో రాజీవ్ రహదారికి సమీపంలోని ఐనాపూర్ గ్రామ శివారు మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న డీసీఎం ఢీకొంది దీంతో ద్విచక్ర వాహనంపై వెనకాల కూర్చున్న సతీష్ దుర్మరణం చెందాడు డ్రైవింగ్ చేస్తున్న వంశీకి తీవ్ర గాయాలయి అప్పమార్కా చితికి చేరుకున్నాడు. వంశిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. విషయం తెలిసిన చర్యల సీఐ ఎల్ శ్రీను, ఎస్సై రాజు, ఘటన స్థలాన్ని పరిశీలించారు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో కొమురవెల్లికి చేరుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పదేళ్లలో బీఆర్ఎస్ చేసింది శూన్యం

**- సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ.**

**- ఎర్రబోలు రాజిరెడ్డి**



తొలిఅడుగు, సిద్దిపేట, జనవరి 24 : పందేండ్ల తర్వాత గ్రామాల్లో సభలు జరుగుతున్నాయని, ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పినోళ్లకే స్కీమ్ లు వచ్చాయని, ఫాంహౌజ్ లో, ఎమ్మెల్యేల ఇండ్లలో లబ్దిదారుల ఎంపిక జరిగేదని సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎర్రబొలు రాజిరెడ్డి అన్నారు.

పదేండ్లు రేషన్ కార్డులివ్వలేదని, ఇప్పుడు గ్రామ సభలకు వచ్చి జనాన్ని రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేవలం ఎన్నికల సమయంలోనే స్కీమ్లు తీసుకొచ్చారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికవెసులుబాటు ప్రకారం పథకాలు అమలు చేస్తున్నదన్నారు..అప్లికేషన్లు తీసుకోవడం అనేది నిరంతర పక్రియ. ఎవరూ ఆందోళన చెందొద్దు. ఏ ఒక్క అర్హుడు నష్టపోయాడన్నారు. బీఆర్ఎస్ చేతకానితనం వల్లే ఇన్ని సమస్యలని తెలిపారు. ఆ పదేండ్ల పాలన బాగుంటే ప్రజాపాలన లో లక్షల అప్లికేషన్లు ఎందుకొచ్చాయి. వందల ఎకరాలున్న భూస్వాములకు రైతుబంధు ఇచ్చారు. కానీ రెక్కల కష్టాన్ని నమ్ముకున్న కూలీలను ఆదుకోలేదు. వారికి కాంగ్రెస్ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నది.' అని రాజిరెడ్డి అన్నారు..

ప్రతిపక్ష నాయకులు ప్రజా సంక్షేమంలో చేపడుతున్న పథకాలు చూసి ఓర్వలేక పోతున్నారు ప్రజాస్వామ్యంపై చౌకబార్ విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరు. ప్రజా సంక్షేమాన్ని మరియు అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాల ప్రచారాలను ప్రజలే తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నయని రాజిరెడ్డి అన్నారు.

# పొడగట్లపల్లి గ్రామంలో గోకులం షెడ్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



%తొలి అడుగు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనవరి 24 : రావులపాలెం. రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతులకు ఉపయోగకరమైన గోకులం షెడ్డులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు.పొడగట్లపల్లి గ్రామంలో సాగివారివీధి,జనిపిరెడ్డి పాలెం,వినాయకపాలెం,సోమాలమ్మ గుడి ఏరియాలలో సాగి లక్ష్మి నరసింహ రాజు, మచ్చా వెంకటేశ్వరరావు,కొండపర్తి వెంకటేశ్వర్లు,వెట్టి సత్యనారాయణ అను రైతులకు మంజూరైన ఈ గోకులం షెడ్డులను ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీల్లో ఏ.బి.ఎస్ విద్యార్థులు ప్రతిభ



తొలి అడుగు, పరవాడ, జనవరి 24 : జీవీఎంసీ 85 వ వార్డు పరిధి గొన్నవానిపాలెంలోని ఏ.బి.ఎస్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఇటీవల ముంబైలోని రంగోత్సవ సంస్థ నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ఏబీఎస్ స్కూల్ కు సంబంధించి 126 విద్యార్థులు మంది పాల్గొనగా అందులో 50- బంగార పథకాలు,40-రజిత పథకాలు,20- కాంస్య పథకాలు సాధించారు. వీరిని శుక్రవారం జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు పి.ఎం. కొండయ్య, పాఠశాల ప్రిన్సిపల్ యు.పద్మజ, పాఠశాల డైరెక్టర్ యు.దీపక్ , చిత్రకళ ఉపాధ్యాయుడు నాయన సురేష్,విద్యార్థులను అభినందించారు.

## రావాడ, పి.బోనంగి గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు



తొలి అడుగు, పరవాడ, జనవరి 24 : రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మరియు పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా రావాడ గ్రామ పంచాయితీ ధర్మరాయుడు పేట గ్రామంలో రావాడ పంచాయితీ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన లేగదూడల మెగా శిబిరంలో 96 ఒంగోలు,జెర్సీ,హెచ్ ఎఫ్ మొదలగు జాతి లేగదూడలు పాడిరైతులు ప్రదర్శించారు.మేలుజాతి రకం ఆడపెయ్యల రైతులకు పాల కేన్ లను, బహుమతులను అందజేసారు. ఈ శిబిరంలో పాల్గొన్న పాడిరైతులందరికీ మినరల్ మిక్చర్ ప్యాకెట్లు,కాల్సియం టానిక్ లు,బలవర్ధక మందులు పంపిణీ చేసారు.పశుసంవర్ధక శాఖ పరవాడ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్య నాలికలు ద్వారా మేలుజాతి ఆడపెయ్యాలను పొందవచ్చని రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్న ఈ పథకం పాడిరైతులు వినియోగించుకొని తమ పాలదిగుబడిని అభివృద్ధి చేసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో వియ్యపు చిన్నా, కోన రామారావు,డైరీ డైరక్టర్లు,వార్డు మెంబర్లు పాల్గొని విజయవంతం చేసారు.పి.బోణంగి మరియు ధర్మరాయుడుపేట గ్రామాలలో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరాలలో 582 పశువులకు,లేగదూడ లకు,మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసారు,పశువులకు చికిత్సలు, గర్భ నిర్ధారణ పరీక్షలు, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందించారు. ఈ పశువైద్య శిబిరాలను సద్వినియోగ పరుచుకుని పాల దిగుబడిని పెంపొందించుకోవాలని కోరారు. వాడచీపురుపల్లి పశువైద్యులు డా.సురేష్ కుమార్ శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రతీ ఏటా ఒక లేగదూడలను పొంది తమ పాడి సంపదను పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి,వాడ చీపురుపల్లి మరియు లంకెలపాలెం పశువైద్యులు డా.సురేష్ కుమార్,డా.అశ్విని, ప్రపుల్లా, పశు గణాభివృద్ధి సంస్థ పశువైద్యులు డా.సౌజన్య,డా.మౌలిక, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, సహాయకులు నూకరత్నం, బాలాజీ,భాస్కర్,పద్మ, లక్ష్మణ్, కృష్ణ,గోపాల మిత్రలు శ్రీను,సుబ్రమణ్యం, చిరంజీవి,సన్యాసి నాయుడు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కంటి వైద్యుల ద్వారా సదరన్ రీ వెరిఫికేషన్



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 24: జంగారెడ్డిగూడెం ఏరియా ప్రభుత్వ హాస్పటల్ నందు కంటి వైద్యుల ద్వారా సదరం రి వెరిఫికేషన్ జరిగినది. ఈ కార్యక్రమంలో పేషెంట్లకు పులిహోర మరియు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ జరిగినది ఈ కార్యక్రమంలో సూర్య విద్యాసంస్థల అధినేత ఈ సిహెచ్ శ్రీనివాసరావు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రమాదేవి సహాయ సహకారములు అందించడం ద్వారా కామవరపుకోట టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ మరి హాస్పిటల్ ఏరియా డైరెక్టర్ నాయుడు శ్రీనివాస్ మరియు ఏరియా హాస్పిటల్ డాక్టర్ రాంబాబు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్పూరి ఠాగూర్ గారి 101వ జయంతి ఉత్సవాలు



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం జనవరి 24 : జంగారెడ్డిగూడెం పేరంపేట రోడ్లో నాయి బ్రాహ్మణ కమిటీ హాలు నందు చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు ఛీ ప్పాడా నరసింహారావు ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ బీహార్ మాజీ ముఖ్యమంత్రి భారతరత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు కర్పూరి ఠాగూర్ గారి 101వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. అనంతరం కర్పూరి ఠాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఎం సత్యనారాయణ మాట్లాడుతూ ... నాయి బ్రాహ్మణ క్షౌర వృత్తి కుటుంబంలో జన్మించి కమ్యూనిజం సోషలిజం సమానత్వం నినాదాలతో బతికేవారిని బీహార్ ముఖ్యమంత్రి అయినా, కర్పూర ఠాగూర్ గారి జీవన విధానం మార్చుకోలేదని అలాంటి గొప్ప వ్యక్తికి మోడీ భారత రత్న అవార్డు ఇవ్వడం బీసీల గర్వించదగిన విషయమై తెలియజేశారు.

## జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 24 : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు నందు జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భీమరాజు మాట్లాడుతూ భేటీ బచావో బేటి పటావో అనేటువంటి నినాదం గురించి వివరించి చెప్పటం జరిగింది. ఈనాటి సమాజంలో బాలికలు విద్య అనేటువంటిది చాలా అవసరం అని చెప్పేసి చెప్పడం జరిగింది. బాలికల చేత ప్రతిజ్ఞ చేయించడం కూడా జరిగింది బాలికల దేశాభివృద్ధికి బాగా పాటుపడాలి బాగా చదువుకోవాలని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి సూపర్వైజర్స్ మంగాదేవి వీర కుమారి, ఉమెన్ పోలీస్ పుష్పావతి, అంగన్వాడి కార్యకర్తలు, సరోజినీ సుజాత మరియు రాణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ పాల్గొనడం జరిగింది.




# ఆస్పత్రి సిబ్బంది నిరవధిక సమ్మె

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం జనవరి 24 : జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కమిటీ పిలుపుమేరకు ఏరియా హాస్పిటల్ సానిటరీ వర్కర్స్ మరియు సెక్యూరిటీ సిబ్బంది, శుక్రవారం నిరవధిక సమ్మె ప్రారంభించారు.

ఆ సంఘం గౌరవ అధ్యక్షులు జంపన వెంకటరమణ రాజు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ లో సానిటరీ వర్కర్స్ కి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కాంట్రాక్టు ఏజెన్సీ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఇతర సమస్యల పరిష్కరించాలని గత నెలలో భోజన విరామ సమయంలో ఆందోళనలు నిర్వహించడం జరిగిందని, కాంట్రాక్టు అధికారులు కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని హామీ మేరకు ఆందోళన విరమించడం జరిగిందన్నారు. కానీ నేటికీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయకపోవడం, ఇతర సమస్యల పరిష్కరించ పోవడంతో, తప్పని పరిస్థితుల్లో నిరవధిక సమ్మె చేయవలసి వచ్చిందని ఆయన అన్నారు.

చాలీచాలని వేతనాలతో కడు దుర్భరమైన పరిస్థితి ఎదుర్కొంటున్న పారిశుద్ధ కార్మికులకు, ప్రభుత్వానికి ఏజెన్సీల పేరిట దళారుల వ్యవస్థను కొనసాగించటం సహేతుకము కాదని, ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి పారిశుద్ధ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన కాంట్రాక్ట్ ఏజెన్సీని తొలగించి ప్రభుత్వమే ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పరిగణించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టు దయాదాక్షరాలపై కార్మికుల జీవితాలు ఆధారపడి ఉన్నాయి అన్న విధంగా పరిస్థితి ఉందని ఇది సరికాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కార్మికులకు జీతాలు చెల్లించ లేని అసమర్ధ కాంట్రాక్ట్ ఏజెన్సీని వెంటనే రద్దు చేయాలని, ఆయన డిమాండ్ చేశారు.



కార్మికులకు ఇవ్వాల్సిన నాలుగు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, కార్మిక వేతనాలు నుండి కట్ చేసిన డబ్బులను పిఎఫ్ ఖాతాలకు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు వేముల రాజు మాట్లాడుతూ అమ్మ సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు, కాంట్రాక్టర్కు విన్నవించుకున్నామని, పలు రూపాల్లో ఆందోళనలు నిర్వహించామని, ఎవరు స్పందించకపోవడంతో నిరవధిక సమ్మె చేయడం జరుగుతుందని, పెండింగ్ వేతనాలు, పీఎఫ్ ఖాతాలకు డబ్బులు జమ చేయాలని ఈ ఎస్ ఐ, ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగిస్తామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి కుంచే వసంతరావు, మేరీ, దయామని, చంద్రకళ, జై దుర్గారావు, ఈ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా రష్యా సోషలిస్ట్ నిర్మాత లెనిన్ వారసత్వాన్ని కొనసాగిద్దాం

**– సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కేజీ రామచంద్రరావు**



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 24 : సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ లో మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు కొనసాగింది. సిరికొండ రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సభ లో మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు కేజీ రామచంద్రన్ మాట్లాడుతూ లేనీన్ రచించిన పుస్తకాలు లేదా ఆ గ్రంథాలపై వివరించారు. 100 సంవత్సరాలు పూర్తయిన ఈనాటికీ లెనిన్ రచనలు అనుసరణీయమైనవి అని అన్నారు. కారల్ మార్క్స్ సృష్టించిన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో నిరూపించిన సోషలిస్టు సమాజాన్ని నిర్మించిన మహా యోధుడు లెనిన్ అన్నారు. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దశ దేశంలో అది అది కూడా యూరప్ లో విప్లవ సాధ్యమన్న మార్క్స్ భావాలకు భిన్నంగా వెనుకబడిన రష్యా దేశంలో విప్లవం సాధించిన కార్మిక వర్గ పుత్రుడు లెనిన్ అని అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యురాలు కె రమ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో లెనీన్ నిజం ప్రాధాన్యత అంశంపై మాట్లాడుతూ అనుసరణీయ, ఆచరణాత్మక, సైద్ధాంతిక కర్త లెనిన్ అన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారి సోషలిజాన్ని నిర్మించారని అన్నారు. నేటికీ ఆయన రచనలు భారతదేశానికి అనువర్తించుకోవడానికి సరిపోతాయని అన్నారు. ఇదే సందర్భంగా అమెరికాలో గెలిచిన డోనాల్డ్ ట్రంప్ పై మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యలు ఫాసిస్టును సూచిస్తున్నాయని అన్నారు. చుట్టూ ఉన్న కెనడా మిక్సీకి లతో పాటు ఇతర దేశాలను అమెరికాలో కలుపుకుంటానని అనడం పాసిసమే అన్నారు. ప్రపంచ దేశాలు అన్నిటిపై పన్నులు పెంచుతానని, అమెరికాను పునర్ వైభవాన్ని సృష్టిస్తానని అనడం సామ్రాజ్యవాదాన్ని, దోపిడిని పెంచడమే అన్నారు. అలాంటి ట్రంప్ ను నా సన్నిహిత మిత్రుడు గా మోడీ వర్ణించడం దుర్మార్గమన్నారు. 75 సంవత్సరాల తర్వాత కూడా భారతదేశంలో




పేదరికం దారిద్రం ఆకలి ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని అన్నారు. మరో ప్రక్క గాజపై ఇజ్రాయిల్ దాడి చేసి 47 వేల మందిని హత్య చేశారని, లక్ష మందికి పైగా క్షతగాత్రులు అయ్యారని 20 లక్షలకు పైగా ప్రజలు నిరాశ్యులయ్యారని అన్నారు. అందుకే సోషలిస్టు నిర్మాణానికి పూనుకోవాలని, దానికి ఆదర్శనీయుడని అన్నారు. ఇంకా ఈ సభలో ఏలూరు జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్కే గౌస్, జి ముత్యాలరావు, సోయం చందర్రావు, కట్టా ముత్యాలరావు కే రాంబాబు, పి శ్రీను మాట్లాడారు అరుణోదయ సంస్థ విప్లవ గేయాలు వినిపిస్తూ సబికులను ఉత్తేజపరిచించింది వి ఐ లెనిన్ కు సభ విప్లవ జోహార్లు అర్పించారు.

# ఘనంగా బైరాపూర్ సైదులు దేవుని(దర్గా) గంధోత్సవం


**– ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్ సి .ఓ .ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



తొలిఅడుగు, కల్వకుర్తి, జనవరి 24 : కల్వకుర్తి నియోజకవర్గం : వెల్దండ మండలం భైరాపూర్ గ్రామంలో జరుగుతున్న సైదులు దేవుడు(దర్గా) గందోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దర్గా వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది...

ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే సైదులు దేవుని(దర్గా) గందోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని.మున్ముందు ఇలాంటి ఉత్సవాలు ఇంకా గణంగా జరుపుకోవాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ సంధర్భంగా గందోత్సవంలో పాల్గొన్న భక్తులు,గ్రామస్తులు మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సైదులు దేవుని దర్గా వద్దకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ ద్వారా 2.50.లక్షల రూపాయలతో రేకుల షెడ్ నిర్మాణం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎల్లపుడు ఆ దేవుని ఆశీర్వాదాలు ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు గ్రామస్తులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేత



తొలిఅడుగు, కల్వకుర్తి, జనవరి 24 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ లో ఫిబ్రవరి 7, 8, 9, తేదీలలో జరిగే శ్రీ శ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి గారికి బ్రహ్మోత్సవాలకూ రావాల్సిందిగా నాగర్ కర్నూల్ క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ధర్మకర్త జి శ్రీనివాస్ మూర్తి ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, నాయకులు, బి నర్సింహులు, ఏ శ్రీనివాస్ గౌడ్, ఎం.ఏ.అజిజ్ తదితరులు పాల్గొన్నారు.

# జెపి దర్గాను దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం:

**– కడ్తల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్**



తొలిఅడుగు, కల్వకుర్తి, జనవరి 24 : కల్వకుర్తి నియోజకవర్గం కొత్తూరు మండలంలోని జెపి దర్గాను ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిప్రీతం కు దర్గాలో ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. అదేవిదంగా పోతుగంటి అశోక్ నాగరిప్ ప్రీతం ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఎస్సీ సెల్ తాలూకా చైర్మన్ జగన్ మరియు మహేశ్వరం ఎస్సి సెల్ చైర్మన్ నరసింహ. శ్రీను. రాజు. సాయిలు. వివిధ మండలాల నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# వెంటిలేటర్ పై ఉన్న కేబుల్ వ్యవస్థకు జీవం పోస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.

**– మంత్రి నారా లోకేష్, ఏపీ ఫైబర్ చైర్మన్ జీవీరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం.**

తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనవరి 24 : ఆలమూరు ఎన్నో ఏళ్లుగా కేబుల్ ఆపరేటర్లు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సమస్యను పరిష్కరించ బోతున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఏపీ ఫైబర్ చైర్మన్ జీవి రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేబుల్ ఆపరేటర్లందరూ రుణపడి ఉంటామని కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ పేర్కొన్నారు. మండల పరిధి నర్సిపూడిలో జరిగిన సమావేశంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఏపీ ఫైబర్ చైర్మన్ జీవి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పసలపూడి సీతారామయ్య మాట్లాడుతూ కేబుల్ ఆపరేటర్ల పై ఉన్న రూ.100 కోట్లు పెనాల్టీలను రద్దుచేసి, ప్రతి నెల సెటాప్ బాక్స్ పై వసూలు చేస్తున్న రూ. 59 ల అద్దె విధానాన్ని ఉపసంహరిస్తున్నట్లు వారు ప్రకటించడం వెంటిలెటర్ పై ఉన్న కేబుల్ వ్యవస్థకు జీవం పోసినట్లే అవుతుందని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రంలోని కేబుల్ వ్యవస్థకు పూర్వ వైభవం ప్రారంభమైందని వారు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే అంచలంచలుగా సెటప్ బాక్స్ లను కేబుల్ ఆపరేటర్లకు అందజేయనున్నట్లు ప్రకటించడం శుభదాయకమని, ఇక రాష్ట్రంలో కేబుల్ వ్యవస్థకు మంచి రోజులు వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషివల్లే ఏపీ



ఫైబర్ పునర్జీవం పోసుకుంటుందని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కేబుల్ ఆపరేటర్ అధ్యక్షుడు మద్దిరెడ్డి మాణిక్యాలరావు, వంటిపల్లి సురేష్, మల్యాల శ్రీనివాస్, దియ్యన పెదకాపు, చెల్లబోయిన నాగేశ్వరరావు, ఈతా పెదకాపు, దూలం ప్రవీణ్, గుత్తుల రాజు పాల్గొన్నారు.

తొలిఅడుగు తెలుగు దిన పత్రిక

## ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలోవిద్యార్థులకు భోజనం ప్లేట్లు వాటర్ బాటిల్స్ బహూకరణ...




తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనవరి 24 : ఆలమూరు : ఆలమూరు మరియు కొత్తపేట న్యాయస్థానాలలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్గా పని చేస్తున్న, ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ బూసి విద్యా ప్రసన్న గారు, జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా, శుక్రవారం మండల కేంద్రమైన ఆలమూరు గ్రామంలోని కండ్రిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించి, వారికి భోజన ప్లేట్లు మరియు వాటర్ బాటిల్స్ను బహుకరించారు. ఈ సందర్భంగా, విద్యార్థులకు క్రమశిక్షణతో చదవాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సహకారంతో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అద్దరి శ్రీనివాసరావు, సహోపాధ్యాయులు పిల్లి రాంబాబు, ముప్పిరి వెర్రియ్య, దిడ్డిరాము , నెల్లి చిన్న, మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మేడపాటి.అరవాలమ్మ, పాఠశాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లు అందించిన విద్యా ప్రసన్నని పాఠశాల సిబ్బంది అభినందించారు.

## కొత్తపేట నియోజకవర్గ క్రిస్టియన్ జేఏసి సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సత్యానందరావు



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనవరి 24 : ఆత్రేయపురం. : ఆత్రేయపురం గ్రామంలో జరిగిన కొత్తపేట నియోజకవర్గ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ మొదటి వార్షికోత్సవ సమావేశానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు.సమావేశం అనంతరం ఎమ్మెల్యే సత్యానందరావుకు జేఏసి ఆధ్వర్యంలో దుశ్శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు,ముళ్లపూడి భాస్కరరావు,కోనాల అంబేద్కర్,చిక్కాల సత్యప్రసాద్,పాలింగి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి మా ప్రభుత్వ ధ్యేయం.



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనవరి 24 : మండపేట మండపేట మండలం, ఇప్పనపాడు, తాపేశ్వరం గ్రామాలలో నిర్మించిన సి.సి.రోడ్లు, డ్రైన్లు గోకులం షెడ్ ను శుక్రవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. తాపేశ్వరం గ్రామంలో రూ.44.00 లక్షల రూపాయలతో నిర్మించిన సి.సి రోడ్లు, డ్రైన్లు ను, రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్ ను, ఇప్పనపాడు గ్రామంలో రూ.34.60 లక్షలతో నిర్మించిన సి.సి రోడ్లు, డ్రైన్లు ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇప్పనపాడు తుల్యభాగ గట్టుపై గల స్మశాన వాటికకు పోవు దారికి కొత్తగా రూ.3.50 లక్షలతో విద్యుత్ స్తంభాలు వేసి వీధిలైట్లు ఏర్పాటుచేయగా వాటిని ఈరోజున ఎమ్మెల్యే వేగుళ్ళ చేతులమీదిగా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల పట్టాభిరామారావు, నూని వీర్రాజు చౌదరి, విత్తనాల గౌరి శ్రీనివాస్, తాపేశ్వరం సర్పంచ్ వాసంశెట్టి రాజేశ్వరి శ్రీనివాసు, ముత్యాల సత్తారావు, వేగుళ్ళ రామకృష్ణ, వాసంశెట్టి శ్రీను, చీకట్ల గోవిందు, వానపల్లి శ్రీను, లంకలపల్లి రాంబాబు, వాసంశెట్టి అంజి, వేగుళ్ళ గణేష్ కుమార్, యలమంచిలి రాజు, రిమ్మలపూడి సుబ్బారావు, ఇప్పనపాడు సర్పంచ్ కుంచె వీరవేణి ప్రసాద్, నైశెట్టి వీరవెంకట రమణ, చోడే పాపారావు, రిమ్మలపూడి వాసు, తిరుశూల బాసి, ఆనందరావు, పి.రాజు, రాజు, ముక్క శ్రీను, గుత్తుల చంద్రరావు, తదితర్లు పాల్గొన్నారు.

## వెల్వర్తి గ్రామ పంచాయతీ కార్యాలయానికి కంప్యూటర్ బహుకరణ

**- కంప్యూటర్ బహుకరించిన శీలోజు దుర్గాప్రసాద్, కవితల సహకారంతో**




తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, జనవరి : 24 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండమండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన అమెరికాలో స్థిరపడిన శీలోజు దుర్గాప్రసాద్-కవిత 63,000/- రూపాయలు విలువగల కంప్యూటర్ మరియు ప్రింటర్ లను ఆయన అన్నయ్య శీలోజు ఆంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఎంపీడీవో జితేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్ లకు అందజేశారు. అనంతరం ఆంజనేయులును ఎంపీడీవో, సెక్రెటరీ లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి కంప్యూటర్ సౌకర్యం లేని విషయాన్ని మా తమ్ముడు దుర్గాప్రసాద్ కు సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి ఈ కంప్యూటర్ ను బహుకరించారని తెలియజేశారు.

# ఘర్షణ వాతావరణంలో గ్రామసభ



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ, జనవరి : 24 ప్రజా పాలనలో భాగంగా వెల్వర్తి గ్రామంలో వలిగొండ మండల ఎంపీడీవో జితేందర్ రెడ్డి అధ్యక్షతన మండల ప్రత్యేక అధికారి జగన్నాథ రావు సమక్షంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లకు సంబంధించిన దరఖాస్తుదారుల పేర్లు చదివి వినిపించారు. లిస్టులో పేర్లు లేని వారు అధికారులతో ఆందోళనకు దిగగా ఘర్షణ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మహిళలు అధికారులను డిమాండ్ చేశారు. అనంతరం అధికారులు చొరవ చేసుకొని ఎవరైనా దరఖాస్తు చేసుకోనివారు, పేర్లు రానివారు ఉంటే వారికి గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి వి. నరేందర్, వ్యవసాయ శాఖ ఏఈఓ సాయి, ఈసీ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ సుకీర్తి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, మాజీ సర్పంచులు బతేపు అంజయ్య, మల్లం శ్రీనివాస్, పసల అన్నమేరి శౌరి, మాజీ ఎంపిటిసి లు గుండు శేఖర్, ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, సీనియర్ నాయకులు కాసుల పెద్దులు గౌడ్ , గ్రామ సీనియర్ నాయకులు కలుకూరి రాములు, చెవ్వ వెంకటేశం, బూడిది పాపయ్య, కలుకూరి చంద్రయ్య, నానమాల ఉప్పలయ్య, నాగిళ్ల యాదగిరి, మల్లం నరేష్, కూచిమల్ల నాగేష్, బైరు సైదులు, పిట్టల గణేష్, ఎడవల్లి నరసింహ, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# ఆస్కార్ బరిలో ప్రియాంక చోప్రా సినిమా..



తొలిఅడుగు, సినిమా సినిమా రంగంలో ఆస్కార్ పురస్కారాలను అత్యంత ప్రతిష్మాత్మకంగా పరిగణిస్తారు. వీటిని అందుకోవాలని నటీనటులందరూ కలలు కంటారు. అలా 2025 ఆస్కార్ అవార్డుల కోసం పోటీ పడుతున్న చిత్రాల జాబితాను అకాడమీ ప్రకటించింది. ఇందులో ఓ భారతీయ సినిమా కూడా ఉండడం విశేషం. కొద్ది రోజుల క్రితం లాస్ ఏంజిల్స్‌లో అగ్నిప్రమాదాల కారణంగా ఆస్కార్ నామినేషన్లు వాయిదా పడ్డాయి. అయితే ఎట్టకేలకు గురువారం (జనవరి 23వ తేదీ) సాయంత్రం 7 గంటలకు నామినేటెడ్ చిత్రాల జాబితాను అకాడమీ ప్రకటించింది. ఇందులో ఓ భారతీయ చిత్రం ఆస్కార్‌కు నామినేట్ అయింది. ఈ చిత్రం పేరు అనూజ. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా, గునీత్ మోంగాతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించడం విశేషం. ఈ చిత్రం లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ కేటగిరీలో ఆస్కార్ పోటీలో నిలిచింది. 'అనుజ' సినిమాలో 9 ఏళ్ల బాలిక కథను చూపించారు. ఈ చిత్రానికి ఆడమ్ జె. గ్రేవ్స్ వహించారు. ఇది ఇండియన్-అమెరికన్ సినిమా. న్యూఢిల్లీలోని బట్టల మిల్లులో తన సోదరితో కలిసి పని చేసే తొమ్మిదేళ్ల అమ్మాయి అనూజ స్టోరీతో రూపొందించారు. బోర్డింగ్ స్కూల్లో చేరి, బాగా చదువుకోవాలని తపించే అనూజ చిన్న వయసులోనే కుటుంబ భారాన్ని మోయాల్సి వస్తుంది. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితిలో ఉన్న అనూజ బోర్డింగ్ స్కూల్లో చేరిందా? తన కలను నెరవేర్చుకోవడానికి ఆమె ఏం చేసింది? ఈ క్రమంలో ఆమెకు ఎదురైన సమస్యలేంటి? అనేది అనూజ మూవీలో చూపించారు. కాగా అనూజ చిత్రంలో 9 ఏళ్ల సజ్దా పఠాన్ 'అనుజ' పాత్రను పోషించింది. సజ్దా గతంలో 2023లో వచ్చిన 'ది బ్రెడ్' చిత్రంలో కూడా నటించింది. అలా అనన్య షాన్‌భాగ్ 'అనుజ' సినిమాలో సజ్దా పఠాన్‌కి అక్కగా నటించింది. ఇది కాకుండా, ఈ షార్ట్ ఫిల్మ్‌లో నగేష్ భోంస్లే, గుల్షన్ వాలియా కూడా నటించారు. 'అనూజ' ఇప్పటి వరకు న్యూయార్క్ షార్ట్స్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024, హాలీవుడ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ లైవ్ ఇన్ యాక్షన్ ఫిల్మ్, మోంట్ క్లైర్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అవార్డులను గెలుచుకుంది. ఇప్పుడు ఏకంగా ప్రతిష్మాత్మక ఆస్కార్ అవార్డులకు నామినేట్ అయ్యింది. దీంతో చిత్ర బృందం సంతోషంలో మునిగి తేలుతోంది.

## హృదయాన్ని తాకే లవ్ మెలోడీ హైలెస్సో హైలెస్సా

తొలిఅడుగు, సినిమా : యువ సామ్రాట్ నాగచైతన్య మోస్ట్ ఎవైటెడ్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మించారు. మొదటి రెండు పాటలు బుజ్జి తల్లి, నమో నమః శివాయకు అద్భుతమైన స్పందన వచ్చిన తర్వాత మేకర్స్ రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన థర్డ్ సింగిల్ హైలెస్సో హైలెస్సాను విడుదల చేశారు. హైలెస్సో హైలెస్సా సాంగ్ నాగ చైతన్య, సాయి పల్లవి మధ్య ఉన్న అనురాగాన్ని అద్భుతంగా చూపించింది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ హృదయాన్ని తాకే మరొక లవ్ మెలోడీని కంపోజ్ చేశారు. శ్రేయ ఘోషల్, నకాష్ అజీజ్ మధురమైన గాత్రంతో ఈ పాట అందరినీ అలరిస్తోంది. సాయి పల్లవి, నాగ చైతన్య కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా వుంది. తండేల్ సినిమా ఫిబ్రవరి 7న విడుదల కానుంది.



## న్యూ ఏజ్ ఫిలిం 'లైలా'

తొలిఅడుగు, సినిమా : మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ అప్ కమింగ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'లైలా'. రామ్ నారాయణ్ దర్శక త్వం వహించిన ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించారు. గురువారం మేకర్స్ సెకండ్ సింగిల్ ఇచ్చుకుందాం బేబీని లాంచ్ చేశారు. లియోన్ జేమ్స్ స్వరపరిచిన ఈ ట్రాక్ అప్ బీట్ మోడ్రన్ స్టయిల్ బ్లెండ్‌తో ఆకట్టుకుంది. సాంగ్ లాంచింగ్ ఈవెంట్‌లో మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ మాట్లాడుతూ "డైరెక్టర్ రామ్ నారాయణ్ కథ చెప్పగానే నేను చేస్తానని చెప్పాను. ఫిబ్రవరి 14న వస్తున్నాం. వాలెంటైన్స్ డే కి సింగిల్స్ తమకు ఎవరూ లేరని బాధపడుతుంటా రు. ఈ వాలెంటైన్స్ డే కి మీకు లైలా వుంది. అమ్మాయిలు సింగిల్ అని అనుకుంటే మీకు సోను మోడల్ వున్నాడు. నా కెరీర్‌లో యాక్షన్ టచ్‌తో అవుట్ అండ్ అవుట్ కామెడీ ఫిల్మ్ ఇదే. న్యూ ఏజ్ ఫిలిం. అందరూ ఎంజాయ్ చేస్తారు"అని అన్నారు. డైరెక్టర్ రామ్ నారాయణ్ మాట్లాడుతూ "ఇలాం టి సబ్జెక్ట్ చేయడం ఒక ఛాలెంజ్. ఇలాంటి సబ్జెక్ట్ ని ఒప్పుకున్నందుకు సాహుకి చాలా థాంక్స్. ఈ కథ ఇద్దరు, ముగ్గురు హీరోలకు చెప్పాను. లేడి గెటప్ వేయడం అంత ఈజీ కాదు. సినిమా అంటే పిచ్చి వున్నాడే చేయాలి. అలాంటి పిచ్చి వున్న విశ్వక్ నాకు దొరికారు. తనకు లైఫ్ లాంగ్ రుణపడి వుంటాను"అని తెలియజేశారు. నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ "లేడి క్యారెక్టర్ ని చేయగలుగుతామా లేదా అనుకునే టైంలో విశ్వక్ ఇలాంటి క్యారెక్టర్ కోసం తాను ఎదురుచూస్తున్నాని చెప్పి సినిమా కోసం చాలా కష్టపడ్డారు. ఇది మంచి క్యారెక్టర్‌గా తన కెరీర్‌లో నిలిచిపోతుంది. తప్పకుం డా ఈ సినిమా అందరికీ నచ్చుతుంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లిరిక్ రైటర్ పూర్ణచారి పాల్గొన్నారు.



## విజయ్ 69కు ఆసక్తికర టైటిల్..



తొలిఅడుగు, సినిమా : దళపతి విజయ్ అంటే దక్షిణాది ప్రేక్షకులకు ప్రత్యేక అభిమానం. తమిళ్ లోనే కాదు తెలుగులోనూ విజయ్‌కు విపరీతమైన క్రేజ్ ఉంది. విజయ్ చివరి చిత్రం దళపతి 69 కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌ను అభిమానులు తెగ వైరల్ చేస్తున్నారు. ఇప్పుడు ఈ సినిమా టైటిల్ గురించి అభిమానులు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే టైటిల్ కు సంబంధించిన కొన్ని రూమర్స్ ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతున్నాయి. విజయ్ సినిమా పేరు 'నాలయ్య తీర్పు' అని కొన్ని వార్తలు వచ్చాయి.చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చిన విజయ్ పద్దెనిమిదేళ్లకే హీరోగా తెరంగేట్రం చేశాడు. విజయ్ నాన్నగారు తీసిన 'నాలయ్య తీర్ప్' సినిమా ద్వారా విజయ్ హీరోగా పరిచయం అయ్యాడు. ఇప్పుడు విజయ్ లాస్ట్ మూవీకి కూడా అదే పేరు పెట్టనున్నట్లు సమాచారం. 1992లో విడుదలైన ఈ సినిమా ఘోర పరాజయాన్ని చవిచూసింది. కాగా విజయ్ దళపతి 69 పేరు ఎప్పుడెప్పుడా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. కాగా, హెచ్ వినోద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ ను జనవరి 26న విడుదల చేయనున్నట్లు సమాచారం. దళపతి 69 ఈ స్టార్ మోస్ట్ హిట్ సినిమాగా నిలిచి 1000 కోట్లు రాబట్టగలదని విజయ్ అభిమానులు ఆశిస్తున్నారు. అన్ని రకాల ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా రూపొందిందని సమాచారం. నటీనటుల ఎంపిక కూడా అలానే ఉందని సమాచారం. అయితే దళపతి 69 విజయ్ రాజకీయ నేపథ్యం ఉన్న చిత్రం అవుతుందా.? ఈ మూవీ చిత్రీకరణ ప్రారంభమై శరవేగంగా జరుగుతోంది. విజయ్ దళపతి 69 పెద్ద కాన్వాస్‌పై పాట సన్నివేశంతో ప్రారంభమైంది.